



నేటి దినపత్రిక

# సూర్య అన్నమయ్య

www.suryaa.com

శుక్రవారం | 31 అక్టోబర్ 2025

పేజీలు 8







# తంబళ్ళపల్లెలో తమ్ముళ్ళ దారెటు?

నిన్న మొన్నటి వరకు పార్టీ కార్యక్రమాలు ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ముందుండే తంబళ్లపల్లిలో నకిలీ మద్యం తుఫాను దెబ్బకి టిడిపి పార్టీ తెగిన గాలిపటంలా తయారైంది. నకిలీ మద్యం తయారీ కేసులో ప్రేమే ఉందని పార్టీ నుండి టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తున్న జయ చంద్రా రెడ్డిని సస్పెండ్ చేయడం తో ప్రస్తుతం నియోజకవర్గంలో ఇంచార్జ్ లేకపోవడంతో ఎవరికి వారే యమునా తీరే అనేలా పరిస్థితి తయారయిందనీ తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-తంబళ్లపల్లిని నడిపించే తమ్ముడు ఎవరు?**

**-ఎవరికి వారే యమునా తీరేలా పసుపు రాజకీయం**

**-గాడిలో పడేది ఎప్పుడు?**

**-ఇన్చార్జి పదవి కోసం జోరుగా ప్రయత్నాలు,,**

**-తెగిన గాలిపటంగా తంబళ్లపల్లి టీడీపీ రాజకీయం,,**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం విషయంలో తెలుగుదేశం పార్టీది తప్పిదమో నిర్లక్ష్యమో తెలియదు కానీ తంబళ్లపల్లి విషయంలో అధిష్టానం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పలువురు తెలుగు తమ్ముళ్లు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే రాష్ట్రంలో అధికారంలో ఉంటూ నియోజకవర్గంలో దూసుకుపోవాల్సిన పరిస్థితు ల్లో జరిగిన ఒక సంఘటన పూర్తిగా ఆ నియోజకవర్గ పరిస్థితినే మార్చి వేసిందని పలువురు తెలియజేస్తు న్నారు. అసలే ఈ నియోజకవర్గం పెద్దిరెడ్డి కుటుం బానికి పెట్టనీ కోట కావడం, చుట్టుపక్కల ఉన్న నియోజకవర్గాలలో పెద్దిరెడ్డి కుటుంబానికి తిరుగులేని బలం ఉండడంతో రాజకీయంగా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఓడించాలంటే బలమైన నాయకులను టిడిపి పార్టీ నియోజకవర్గంలో ఏర్పాటు చేసుకోవాలి. గత టిడిపి ఇంచార్జ్ ఆరోపణలు ఎదుర్కొంటూ పార్టీ నుంచి బయట కి వెళ్లడంతో ఇప్పుడు తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జి పదవి ఖాళీగా ఉంది. అయితే వెంటనే దిద్దుబాటు చర్యలు తీసుకోవలసిన అదిష్టానం వేచి చూసే ధోరణిలో ఉండడంతో తంబళ్లపల్లిలో నడిపించే తమ్ముడు ఎవరో తెలియక పాపం తెలుగు తమ్ముళ్లు ఎవరికి నచ్చినట్లు వారు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి,,,

### అధిష్టానం మనసులో ఏముందో?

తంబళ్లపల్లి విషయంలో టిడిపి అధిష్టానం మనసులో ఏముందో తెలియదు కానీ టిడిపి బండి నీ నడిపేందుకు మాత్రం అనేకమంది భారీగానే తమ ప్రయత్నాలు మొదలుపెట్టారు. గతంలో ఈ నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించిన నాయకులతోపాటు, పక్క నియోజకవర్గాలకు చెందిన నాయకులు, నియోజవర్గానికి చెందిన మరి కొంతమంది నాయకులు భారీగానే పైరవీలు చేస్తున్నారు. అయితే గతంలో జరిగిన తప్పును కొంచెం ఆలస్యమైనా సరిదిద్ది మరి పెద్దిరెడ్డి కుటుంబానికి గట్టి పోటీ ఇవ్వాలని ఉద్దేశంతో అధిష్టానం కూడా అన్ని లెక్కలను బేరీజు వేసుకొని ఇన్చార్జిని ఎంపిక చేసే పనిలో నిమగ్నమై ఉంది. అయితే అంతలోపు ఎవరికి నచ్చినట్లు వారు పెత్తనం చాలా ఇస్తూ కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తుండడంతో తొందరగా ఇంచార్జి నియమిస్తే తెలుగు తమ్ముళ్లు కు అయోమయం లేకుండా పోతుందని, అలా కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం అధికారంలో ఉన్నా సరే తంబళ్లపల్లిలో కుదురుకునే అవకాశమే ఉండదని పలువురు తెలియజేస్తున్నారు. మొత్తానికి అధికారంలో ఉన్న తెగిన గాలిపటంలా ఉన్న తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి అధిష్టానం వేగంగా దృష్టి సారించి గాడిద పెడుతుందో లేక గాలికి వదిలేస్తుందో వేచి చూడాలి.

## కోటి సంతకాలతో

# కూటమి కుట్రలు అడ్డుకుందాం

**-రివర్స్ గేర్‌లో చంద్రబాబు పాలన**

**-మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందాం**

**-మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి**

**సంబేపల్లిమేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం చేపడుతున్న కుట్రలను కోటి సంతకాలతో తిప్పికొడదామని వైఎస్ ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.సంబేపల్లె మండలం లోని మోటకట్ల, ప్రకాష్‌నగర్ కాలనీ, నారాయణరెడ్డిపల్లె, దుద్యాల, సంబేపల్లె, రౌతుకుంట గ్రామాల ప్రజలు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరివర్స్ గేర్‌లో చంద్రబాబు పాలన సాగుతోందని,

మిగతా 2లో



# అరవీడులో ఇద్దరు బాలికలు అదృశ్యం

**-బడికి వెళ్లినబాలికలు తిరిగి రాలేదు**

2లో

**-బాలికల అదృశ్యంపై మిస్సింగ్ కేసు నమోదు**





సూర్య www.suryaa.com



# కరెంట్ షాక్‌తో వైద్య శాఖ సిబ్బంది హడల్

**-ఊడుతున్న పెచ్చులు,, కారుతున్న నీళ్లు,, గోడలకు కరెంట్ ఎర్త్**

**-కొత్త భవనంలో ఓపి ఏర్పాటు**

**చిట్వేలి, మేజర్ న్యూస్:** తుఫాను ప్రభావంతో భారీగా కురుస్తున్న వర్షాలు ఈ నేపథ్యంలో చిత్వేలి లోనే ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి దయనీయంగా మారింది. సిబ్బంది అక్కడ నిలుచుకోవాలన్న నిలవలేని పరిస్థితి. ప్రతి గదిలోను కారుతున్న వర్షపునీళ్లు ఊడుతున్న పెచ్చులు. గోడలను తగిలితే కరెంటు సప్లై రావడంతో భయప్రాంతలకు గురైన సిబ్బంది. ఏమి చేయాలను అర్థం కాక కొత్త భవనంలోని ఏడి కార్యాలయంలో తాత్కాలికంగా ఓపి, సేవలు నిర్వహించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలన్న భావన అధికారులు తీసుకున్న నిర్ణయం. పాత ఆస్పత్రి భవనం వద్ద కొందరు అక్కడే నిలిచి వైద్యం కోసం వచ్చే ప్రజలకు తాత్కాలికంగా కొత్త భవనంలో ఓపీలు చూస్తున్నామని చెప్పే పరిస్థితి ఏర్పడింది. వర్షాలకు ముందే నూతన ఆసుపత్రి ప్రారంభమైయుండే బాగుండేదని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. వర్షాల కారణంగా పాత ఆసుపత్రిలో అడుగుపెట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు పరికరాలు తడిచిపోతున్నాయి. పది పడకల ఆసుపత్రి ఉన్న ఐదు పడకల గది కూడా పైన నుండి పెచ్చులు ఒక వైపు రాలుతుంటే మరోవైపు నీరు కారుతున్నాయి. ఇలాంటి సమయంలో ఎవరైనా గర్భిణీ స్త్రీ వస్తే ఏంటి పరిస్థితిని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోడలు భారీగా తడిచిపోవడంతో లోపల గోడలు తాగితే కరెంటు ఎర్త్ పాస్ అవుతుంది. సిబ్బంది ఏ పరికరాన్ని తగలాలన్నా భయభ్రాంతులకు గురయ్యారు. ఇక్కడున్న సమస్య ఉన్నత స్థాయి అధికారులకు తెలియజేశారు ఏమో వారు అందించిన ఆదేశానుసారం తాత్కాలిక వసతులు ఏర్పాటు చేసుకొని నూతన భవనంలో గదిలో వైద్యం ప్రజలకు అందిస్తున్నారు. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు త్వరతగతిన నూతన ప్రభుత్వాసుపత్రిని ప్రారంభించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని చిట్వేలి మండల ప్రజలు వేడుకుంటున్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండలంలో రాచగుడి పల్లె సాలా బాద్ గ్రామంలో





యందు సచివాలయాలను ఒంటిమిట్ట సుజాతమ్మ గురువారం తనిఖీ చేశారు. సచివాలయాలను ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్లను ఐవిఆర్ఎస్ జరుగుతున్న ప్రోగ్రాం పై ప్రజలకు అవగాహన కల్పించారు. సచివాలయాల్లో అవకతవకలు జరిగితే వెంటనే చర్యలు తీసుకుంటామని త్వరలో మండలంలోని అన్ని సచివాలయాలను పరిశీలిస్తామని అలాగే మండలంలోని ప్రతి పాఠశాలల్లో విద్యార్థులకు భోజన కార్యక్రమాలను కూడా పరిశీలిస్తామని ఏవైనా పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సుజాతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రతి గ్రామాల్లో ఉండే డంపింగ్ యార్డ్ లను కూడా పరిశీలిస్తామన్నారు.

## చౌడయ్యా కుంట అలుగునీరు రెడ్డి చెరువు (దర్గా చెరువుకు) నీరు మళ్లింపు



**రామాపురం మేజర్ న్యూస్:** చౌడయ్య కుంట అలుగు నీరు రెడ్డి చెరువు ( దర్గా చెరువు) కు మళ్లించినట్లు తహసీల్దార్ వెంకటేశులు తెలిపారు. మండలంలోని నీలకంఠరావుపేట పంచాయతీ పరిధిలోని చౌడయ్య కుంట. భద్రయ్యకుంటలు నిండి భద్రయ్య కుంట ప్రమాదపు అంచులలో కట్టపైనుండి నీరు ప్రవహించడంతో నీలకంఠరావుపేట టిడిపి నాయకులు ఆ గ్రామ ఉపసర్పంచ్ మహబూబ్ బాషా. పెంచల రెడ్డి.భాష వల్లి. యూనిట్ ఇంచార్జ్ మహబూబ్ బాషా లు. రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే ఆయన తహశీల్దార్ వెంకటేశులు. ఇరిగేషన్ ఏ ఈ మహబూబ్ బాషాలకు ఆదేశించడంతో వెంటనే అధికారులు స్పందించి గురువారం ఆ గ్రామ టిడిపి నాయకులు ఉపాధి కూలీలచే చౌడయ్య కుంట అలుగు నీళ్లు రెడ్డి చెరువుకు మళ్ళించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నీలకంఠ రావు పేట గ్రామ ఉపసర్పంచ్ ఎస్ మహబూబ్ బాషా. టిడిపి నాయకులు పెంచల్ రెడ్డి. అబ్బ్ బిక్కమ్ సిద్ధ. రియాజ్. హాలీ .ముజీహిద్. ఉపాధి కూలీలు పాల్గొన్నారు.





# కోటి సంతకాలతో కూటమి కుట్రలు అడ్డుకుందాం

**(మొదటి పేజీ తరువాయి)** ప్రజల ప్రయోజనాలు ప్రమాదంలో పడ్డాయన్నారు. జగనన్న పాలనలో ప్రజల సంక్షేమం ప్రజల ముంగిటికి చేరిందన్నారు, కూటమి ప్రభుత్వం పేదల కలలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రజల ఆరోగ్య హక్కును ధనికుల ఆస్తిగా మార్చే కుట్ర జరుగుతోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు పాలనను రివర్స్ గేర్ పాలనగా అభివర్ణిస్తూ, ఆయన పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వైద్యాన్ని పేదల దరిదాపుల నుంచి దూరం చేయాలనే ప్రయత్నానికి ప్రజలే అడ్డుగోడగా నిలవాలన్నారు. జగన్ మోహన్ రెడ్డి సంకల్పించిన ప్రజావైద్య విధానాన్ని కాపాడడం ప్రతి కార్యకర్త బాధ్యత" అని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, అవి పేదల ఆరోగ్య భద్రతకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. ఆ నిర్మాణాలను అడ్డగించే ప్రయత్నం చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో రచ్చబండలు ఏర్పాటుచేసి సంతకాల సేకరణను బలోపేతం చేయాలని, ఆ తర్వాత గవర్నర్‌కు సంతకాల ప్రతులు అందజేసి ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించాలని సూచించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఇది ప్రజా ఉద్యమం కావాలన్నారు. పౌరసమాజం, మేధావులు, ప్రజాసంఘాలు అందరూ కలిసిరావాలని పిలుపు నిచ్చారు. కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటామన్నా రు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కొర్ల ఉపేంద్ర రెడ్డి మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి మాజీ ఎంపీపీ రెడ్డి బడుగు రెడ్డన్న వైస్ ఎంపిపి శ్రీధర్ రెడ్డి, మాజీ డీసీసీబి డైరెక్టర్ సేర్ వెంకట్రామి రెడ్డి, సర్పంచ్ లు అంచల రామ చంద్ర,మోహన్,వెంకట రమణ నాయక్, ఎంపీటిసి లు భద్రయ్య, రఘు, మీసాల భాగ్యమ్మ వైసిపి నాయకులు వాసుదేవ రెడ్డి బయన్న అన్నారెడ్డి అమర్నాథ్ రెడ్డి కాకులపల్లి రమణారెడ్డి నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అరవీడులో ఇద్దరు బాలికలు అదృశ్యం

గాలివీడు,మేజర్ న్యూస్‌బీ వారిద్దరూ స్నేహితురాలు, ఎక్కడికి వెళ్లినా ఇద్దరు జతగా కలిసే వెళ్లేవారు, పాఠశాలకు కూడా ఇద్దరూ కలిసే వెళ్లారు ఏమైందో ఏమో, ఏమి జరిగిందో ఇద్దరు విద్యార్థులు పాఠశాలకు వెళుతున్నామని చెప్పి స్కూలుకు పోకుండా అదృశ్యమైనారు, వారే జుబేదా (15), జాస్మిన్ లు(13,) విద్యార్థుల అదృశ్య సంఘటన అరవీడులో చోటు చేసుకున్నది. విద్యార్థులు ఇద్దరిపై స్థానిక పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు అయినది. పోలీసుల కథన మేరకు వివరాల్లోకి వెళితే మండలంలోని అరవీడు పంచాయతీ కస్పాలో నివసిస్తున్న నూరు భాష, రజియాలా కుమార్తె జాస్మిన్, అదే గ్రామానికి చెందిన ఖాదర్ వలీ సాహిదా బేగం చాకుడు బాలిక జుబేదా, వీరు ఇద్దరూ స్థానిక గాండ్ల పల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్నారని ప్రతిరోజు ఇద్దరూ కలిసి పాఠశాలకు పోతూ వస్తూ ఉండేవారని పోలీసులు తెలిపారు అందులో భాగంగా బుధవారం ఉదయం పాఠశాలకు వెళుతున్నామని ఇంటిలో చెప్పి బయలుదేరారని కానీ వారు బడికి వెళ్లకుండా అదృశ్యమైనట్లు తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు హాజరు కాకపోవడంతో ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారని వెంటనే అప్రమత్తమైన విద్యార్థుల తల్లిదండ్రులు చుట్టుపక్కల గాలించగా కనపడకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ పేర్కొన్నారు. వారి ఫిర్యాదు మేరకు విద్యార్థులైన జుబేదా, జాస్మిన్ లపై క్రైమ్ నెంబర్ 130/2025 మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అదృశ్యమైన బాలికలలో ఒకరైన జుబేదా బేగం కు,అమ్మానాన్న ఇద్దరు లేరని వారి సమీప బంధువులైన ఖాదరవల్లి సాహిదా బేగం సాకుతున్నారని గ్రామస్తులు తెలిపారు. అమ్మానాన్న లేకపోవడంతో ఆ బాలికను వీరే బాగోగులు చూసుకుంటున్నారని పేర్కొన్నారు. బాలికల తల్లిదండ్రులు నిరుపేదలని వారు రాళ్లు కొట్టుకొని జీవనం సాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

**నేటి దిన పత్రిక సూర్య వార్తకు స్పందన**

# మానవత్వం చాటుకున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్



సూర్య www.suryaa.com

25 Oct 2025 • Page 7

**గోడపై నుండి పడి విద్యార్థికి తీవ్రగాయాలు**

- వైద్యానికి ఆర్థిక సాయం కోసం తల్లిదండ్రులు వేడుకోలు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ షమీ కుమారుడు మహమ్మద్ అయాన్ (6) ప్రమాదవశాత్తు ఓగోడపైనుండిక్రిందకుపడి తీవ్ర గాయాలకు గురయ్యాడు. దీంతో కిడ్నీలు ఎక్కువగా దెబ్బతిని తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు.బాలుడికి ఆపరేషన్ చేయించకుంటే ఆ ఇన్ఫెక్షన్ గుండెకు చేరే అవకాశం ఎక్కువగా ఉందని వైద్యులు తెలిపారు.బాబుకు తక్షణం ఆపరేషన్ కోసం పది లక్షల వరకు ఖర్చవుతుందని డాక్టర్లు తెలిపారు.ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న షెమీకి వైద్యం చేయించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.తమ కుమారుడి ఆపరేషనుకు దాతలు సాయం చేసి బాబు ప్రాణాలు కాపాడాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.సాయం చేయదలచిన వారు 78937 17761 అనే మొబైల్ నెంబరుకు ఫోన్ చేయాలన్నారు.కావున మనసున్న దాతలు ముందుకొచ్చి బాలునికి ప్రాణదానం చేయాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

**బి.కొత్తకోట, మేజర్ న్యూస్:**బి.కొత్తకోటకు చెందిన ఆటో డ్రైవర్ షమీఉల్లా కుమారుడు ఆయన్(9) ఏళ్ల బాలుడు ఇంటి పై గోడపై నుంచి పడి తీవ్ర గాయాలవడంతో హాస్పిటల్ లో అడ్మిట్ చేయడం జరిగింది.వైద్యులు తమ కుమారుడికి కిడ్నీలు పాడయ్యాయని తక్షణమే ఆపరేషన్ చేయించాలని ఆపరేషన్ కు పది లక్షల వరకు ఖర్చవుతుందని డాక్టర్లు తెలిపారని ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న వారి ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉందని తెలియడంతో వెంటనే లిస్పందించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ (9)బాలుడు అయాన్ పరిస్థితి నన్ను తీవ్రంగా కలచివేసిందని అతని చికిత్సకు అన్ని విధాలుగా సహాయం అందించాలని తన బృందానికి తెలపడం జరిగిందని అనారోగ్యానికి గురైన బాలుడు అయాన్ త్వరగా కోలుకోవాలని తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన నారా లోకేష్





## మొంథా తుఫాన్ తో అతివృష్టి- అనావృష్టి..

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలో మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసి మండలానికి తూర్పున గల ప్రాజెక్టులు, చెరువులు నిండి పరవళ్ళు తొక్కి టమోటా, వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు అతివృష్టితో నష్టపోగా మండల కేంద్రానికి తూర్పు ప్రాంతంలోని చెరువులకు సాగునీటి సౌకర్యం లేక అనావృష్టితో అరకొరా నీరు చేరడం పై సాగునీటి ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కురుస్తున్న వర్షాలకు పెద్దేరు ప్రాజెక్టు, చిన్నేరు ప్రాజెక్ట్, దబ్బులగుట్టపల్లి ప్రాజెక్టు, గుండ్లపల్లి, గోపి దిన్ని, రా చెరువు, బయ్యమ్మ చెరువు, కొటాల చెరువు, అన్నగారిపల్లె ఆనకట్ట, కుంటలు నిండి మొరవ పోయి నీటితో కళకళలాడుతున్నాయి. అయితే తూర్పు ప్రాంతంలోనే కోటకొండ చెరువు, బాలిరెడ్డి చెరువు, కన్నెమడుగు చెరువు, ఈదల చెరువుల కు అరకొర నీరు చేరాయి.మండలంలో ఓవైపు అతివృష్టి మరోవైపు అనావృష్టి తాండవిస్తోంది. పడమటి ప్రాంతంలోని నేటి జలాశయాలు నిండడంతో సుమారు 7000 ఎకరాలకు పైగా సాగయ్యే సూచనలు కానవస్తున్నాయి. రైతులు రబీ పంటకు సిద్ధమవుతున్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు వరి, వేరుశెనగ,మొక్కజొన్న, ప్రొద్దుతిరుగుడు, కర్బూజ, గుమ్మడి విత్తనాలు సబ్సిడీలో అందించి వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని మండల చెరువుల సంఘ అధ్యక్షుడు మరియు పెద్దేరు చైర్మన్ కొటాల శివకుమార్, ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డిలతో బాటు ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

## దశ దిశ దిన కర్మకు హాజరైన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్



**రాజంపేట,మేజర్ న్యూస్:** గురువారం రాజంపేట పట్టణం నూనె వారి పల్లె నందు మద మంచి శివ శరత్ కుమార్ దశ దిశ దిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు . అనంతరం ఆయన మాట్లాడుతూ ఈమధ్య రైలులో ప్రయాణిస్తూ రైలు కిందపడి చనిపోవడం చాలా బాధాకరం కానీ వారి కుటుంబంలో దుఃఖాన్ని మిగిల్చి ఈరోజు మన మధ్య లేకపోవడం వారి కుటుంబంలో దుఃఖాన్ని మిగిల్చి అనంత లోకాలకు పోవడం మరపురాని విషయం అని తెలియజేస్తూ వారి వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, అక్షర స్కూల్ అధినేత దొంతం శివ, గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, పోలీస్ శివ, రాంనగర్ నరసింహ, తేజాల ఆనంద్, సిద్ధిక్, సుండుపల్లి క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ బాబు నాయుడు, శివరాం నాయుడు, మట్టి సింగల్ విండో ప్రెసిడెంట్ నాగరాజ నాయుడు, బిజెపి నాయకులు మహేశ్వర రాజు, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి



**పీలేరు మేజర్ న్యూస్ :**పీలేరు పట్టణం చిత్తూరు రోడ్డు లోని మాడల్ కాలనీలో త్రివేణి (26) అనే యువతి కుమార్తె హర్షిత (7)కుమారుడు నితీష్ (5)తో కలిసి కాపురం ఉంటున్నారు.భర్త సుబ్రహ్మణ్యం - తిరుపతిలో ఆటో నడుపుతూ అప్పుడప్పుడు తన ఇంటికి వచ్చి పోయేవాడు త్రివేణి తిరుపతి రోడ్డులోని రాజా ఏజెన్సీ షాపు నందు పనిచేస్తున్నది. బుధవారం రాత్రి త్రివేణి తన ఇంటిలో అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమె చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ఉపాధ్యాయులు లేని చదువు వృథా

### -మా పిల్లలను ప్రభుత్వ బడిలో చదివిస్తున్నాం టీచర్ లేకపోతే ఎలా విద్యార్థుల తల్లిదండ్రుల మొర
### -మండలాన్ని ఉపాధ్యాయుల కొరత పీడిస్తుందా ప్రభుత్వం పరిష్కరించదా







**చిట్వేలి, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన విద్య అందుతున్న చోట ఉపాధ్యా ఉపాధ్యాయుల కొరతతో 31 మంది పిల్లలు ఉన్న చోట ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా నాలుగు నెలల క్రితం ఒక ఉపాధ్యాయుని పక్కనే ఉన్న చిల్ల వాళ్ల పల్లి, ప్రాథమిక పాఠశాలకు పంపారు. అక్కడ 6 మంది పిల్లలు ఉన్నారు. ఎక్కడ ఉపాధ్యాయులు అవసరం ఆలోచించాల్సిన విద్యా శాఖ నాలుగు నెలల నుండి ఒక ఉపాధ్యాయుడు తోనే 31 మందికి పాటలు చెప్పారు. ఎక్కడో కాదు చిట్వేలి మండలంలోని నక్కలపల్లి, గ్రామపంచాయతీలో ప్రాథమిక పాఠశాల పరిస్థితి. గురువారం, విసిగిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపించకుండా పాఠశాలకు తాళాలు వేశారు. స్కూలు బయట విద్యార్థుల తల్లిదండ్రులు బైఠాయించి కూర్చున్నారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు ఇక్కడే విధులు నిర్వహిస్తే మా పిల్లలను బడికి పంపిస్తామని మా పిల్లల భవిష్యత్తు కూడా ముఖ్యమే కదా ప్రభుత్వ పాఠశాలలో చదివించమని ప్రభుత్వం చెపుతున్న విధానాన్ని నమ్మి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పై నమ్మకం ఉంచి మా గ్రామ పంచాయతీలో ఉన్న పాఠశాలను అభివృద్ధి పదంలో నడిపించాలన్న ఉద్దేశంతో మా పిల్లలను ఇక్కడే చదివించుకుంటూ ఉంటే నాలుగు నెలల నుండి ఒకే ఉపాధ్యాయుడితో కాలం వెళ్లగొచ్చేతే ఎలాగాని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు మంది ఉన్న పిల్లలచోట విద్యాశాఖ నిర్ణయం తీసుకుంటే ఒక వాలంటరీని ఏర్పాటు చేస్తే బాగుంటుంది కదా అని ప్రశ్నించారు. నాలుగు నెలల నుండి గ్రామపంచాయతీ సర్పంచ్, వారి సొంత నిధులతో వాలంటీర్ను పెట్టి పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు వ్యక్తం చేశారు. ఏమి పట్టనట్లు వ్యవహరిస్తే ఎలాగని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్బంధనలు అధికారులు పాటించకపోతే ఇలాంటి సంఘటనలే జరుగుతాయి. సున్నితమైన సమస్యను జటిలంగా తయారయ్యేంతవరకు ఎందుకు తీసుకొస్తున్నారని ఆ గ్రామపంచాయతీలోని ప్రజలు అధికారులను ప్రశ్నించే పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యపై కోడూరు నియోజకవర్గ ఓ బడా నాయకుడు నుండి కూడా ఎంఈఓకు ఫోన్‌కాల్ వచ్చి ఆ సమస్యను పరిష్కరించండి అని చెప్పిన ఏమీ పట్టనట్లు విద్యాశాఖ అధికారి ప్రవర్తించారని విద్యార్థులతల్లిదండ్రులు, సర్పంచ్, వాపోయా. మరో ఉపాధ్యాయుడు విధుల్లోకి వస్తే మా పిల్లలను పాఠశాలకు పంపిస్తామని లేకపోతే మా యొక్క నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేనంత కూడా వెనకాడబోమని ఆ మహిళా మణులు వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎంఈఓ 1 పరిష్కరించే దిశగా ముందుకు వెళతారా లేక పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్తారా ఈ సమస్యకు పరిష్కారం చూపుతారా అనే విధానంపై వేచిచూడాల్సిఉంది. గత ఐదు సంవత్సరాల నుండి కూడా ఇదే తంతు ఈ మండలంలో నడుస్తుంది ఉపాధ్యాయుల కొరత పీడిస్తున్న ఆ సమస్యకు పరిష్కారం దిశగా ప్రభుత్వం చొరవ చూపుతోందని గతంలో ఐదేళ్లు ఎదురు చూశారు. సుమారు 55 మంది ఉపాధ్యాయులు మండలానికి కొరతగా ఏర్పడ్డారు. పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు వస్తే ఇలాంటి సమస్యలే ఉండవని ఇప్పుడు జరిగిన సంఘటన చూసిన ప్రజలు అంటూ ఉన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపి నాణ్యమైన విద్య ప్రాథమిక విద్య నుండి పిల్లలకు అందిస్తే బాగుంటుందని ఉన్నత స్థాయి అధికారులు చొరవ చూపి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆ గ్రామ ప్రజలు కోరారు.

## పాఠశాల యాజమాన్యం కాలయాపన, విద్యార్థులకు బెదిరింపులు వారికి దిక్కెవరు?



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం లోని అనంతరాజుపేట పంచాయతీ పరిధిలోని మినీ గురుకులంలో వంట మనుషులు లేకపోవడంతో విద్యార్థినుల చేత పనులు చేయించుకుం టున్నారని, ఇది రాజ్యాంగం కల్పించిన బాలికల హక్కులకు భంగమని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. బాలికలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని, తల్లిదండ్రుల ఆశలతో గురుకులంలో చేర్పిస్తే,ఇలాంటి సమస్యలు పెరిగిపోవడంతో వంట మనుషుల బదులు బాలికల చేత పనులు చేయించుకుంటూ పాఠశాల యాజమాన్యం కాలయాపన చేస్తోందని, ఎవరైనా బయట వారికి చెబితే ప్రాణాలు తీస్తామని, స్కూల్ నుంచి పంపించివేస్తామని బెదిరిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. బాలికలకు కార్మిక విముక్తి కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాలలో ఏమి జరుగుతుందో అని విలేకరులు ప్రశ్నించగా, యాజమాన్యం ఉలుకు పలుకు లేకుండా వ్యవహరిస్తున్నారని దీనిపై సంబంధిత అధికారులు చొరవచూపి చర్యలు తీసుకోవాలని స్థానికులు వారి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎన్.సి.సి సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రత్యేక కోటా

### - మిట్స్ యూనివర్శిటీలో ఎన్.సి.సి అధికారుల ఇంటరాక్షన్ సెషన్

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టూ బీ యూనివర్సిటీకు ఎన్.సి.సి లెఫ్టినెంట్ కల్నల్ హెచ్.లలిత్ బాబు,అడ్మిన్ ఆఫీసర్ 30 ఆంధ్ర బెటాలియన్,కడప,లెఫ్టినెంట్ కల్నల్ పి.లోగనాథన్ మరియు నాయక్,సుభేదర్-వేత్రయాన్.వి,35 ఆంధ్ర బెటాలియన్ చిత్తూరువారితో గురువారం ఇంటరాక్షన్ సెషన్ నిర్వహిం చినట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఎన్.సి.సి విద్యార్థుల ట్రైనింగ్ సదుపాయాలు, ప్యారేడ్ గ్రౌండ్,శిక్షణ పరికరాలు,క్యాడెట్లకు అందుబాటులో ఉన్న మౌలిక వసతులను సందర్శించారు.ఈ సందర్భంగా లెఫ్టినెంట్ కల్నల్ హెచ్.లలిత్ బాబు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద యూనిఫాం యువజన దళంగా ఎన్సీసీ ప్రసిద్ధి పొందిందని,రేపటి పౌరుల్లో క్రమశిక్షణ,సేవాభావం,దేశభక్తి,నాయకత్వ లక్షణాలు పెంపొందిం చడంలో ఎన్సీసీ ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు.ఆధునిక విద్యా వ్యవస్థలో ప్రతి విద్యార్థికి ఎన్సీసీ చోటు కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందని,ఎన్సీసీ క్యాడెట్ వారానికి కనీసం నాలుగు గంటల సమయాన్ని కేటాయించాల్సి ఉంటుందన్నారు.ఎన్సీసీలో శిక్షణ అనంతరం అందించే ఏ,బీ,సీ సర్టిఫికెట్లు విద్యార్థుల ఉన్నత విద్య,ఉద్యోగాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు.ప్రభుత్వ ఉద్యోగాలకు ఎన్.సి.సి సర్టిఫికేట్ల ప్రత్యేక కోటా ఉంటుందన్నారు.సీ సర్టిఫికెట్ పొందిన అభ్యర్థులకు ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఆర్మీలో అవకాశం కల్పిస్తారని,ఎన్సీసీ ఏ,బీ,సీ సర్టిఫికెట్లు కలిగిన వారికి పోలీస్ నియామక పరీక్షల్లో అదనంగా మార్కులు కేటాయిస్తారన్నారు.వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలు,నిఘా,భద్రత,సెక్యూరిటీ ఉద్యోగాల్లో వీరికి ప్రాధాన్యం లభిస్తుందన్నారు.క్యాడెట్స్ వీటిపై అవగాహన పెంచుకోవాలన్నారు.ఈ కార్యకమంలో ఎన్.సి.సి లెఫ్టనెంట్ డాక్టర్ నవీన్ కుమార్ మరియు ఎన్.సి.సి విద్యార్థులు పాల్గొన్నారు.



# హార్సిలీహిల్స్‌లో స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్ల ట్రెక్కింగ్

- ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా ర్యాలీ
- గాలిబండలో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించిన స్కౌట్స్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో 159 మంది స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు హార్సీ హిల్స్ నందు ట్రెక్కింగ్ ను నిర్వహించారు. రాయచోటిలో ఈనెల 25వ తేదీ నుండి ప్రారంభమైన శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ట్రెక్కింగ్ అనంతరం పర్యావరణాన్ని కాపాడమంటూ ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించడానికి ర్యాలీ చేపట్టారు. అనంతరం గాలిబండ పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను, గాజు ముక్కలను ఏరివేసి శుభ్రపరిచారు. అనంతరం హార్సిలీహిల్స్‌లోనిస్కౌట్స్ ప్రాంతీయ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిఅక్కడ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1959 మే 23న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ భీమసేన్ సాచార్ హార్సిలీ హిల్స్ నందు ఈ శిక్షణా కేంద్రానికి స్థలాన్ని కేటాయించడం జరిగిందని వివరించారు. అప్పటినుండి 8 జిల్లాలకుచెందిన రాయలసీమ విద్యార్థులే కాకుండా దక్షిణ భారత దేశంలోని రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు కూడాఇక్కడశిక్షణపొందడం జరుగు తోందని వారు తెలిపారు. శిక్షణ కేంద్రం నందు ప్రస్తుతం ఉన్న భవనాలు కూలిపోయే దశలో ఉన్నందున నూతనభవనాల నిర్మాణం చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. ప్రహరీ గోడ నిర్మాణానికి, స్కౌట్ భవనానికి నీటి సరఫరాను పునరుద్ధరిం చడానికి అధికారులకు విన్నవించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలోలీడర్ఆఫ్‌దికోర్స్ శకుంతల, జయరాం,శివప్రసాద్ ,వెంకటేశ్వర్లు కన్నన్, అసిస్టెంట కమిషనర్‌చంద్రశేఖర్, అసిస్టెంట్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, స్కౌట్ మాస్టర్లు,గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.



# వైకాపా మునిసిఫల్ వింగ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రసాద్ బాబు

సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన నిస్సార్ అహ్మద్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వైకాపా మునిసిఫల్ వింగ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మదనపల్లె పట్టణానికి చెందిన కొండుపల్లి ప్రసాద్ బాబు నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఆయనను మదనపల్లె వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పూల మాల,శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ కొండుపల్లి ప్రసాద్ బాబు పార్టీలో క్రీయాశీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. 6వ వార్డు కౌన్సిలరుగా ప్రజలకు విశేషమైన సేవలందించారని,ఆయన సమర్ధతను గుర్తించి పార్టీ అధిష్టానం జిల్లాస్థాయి పదవి అప్పగించడం శుభపరిణామమన్నారు. అనంతరం ప్రసాద్ బాబు తనపై నమ్మకం ఉంచి జిల్లాస్థాయి పదవి అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. త్వరలో జరుగబోవు మునిసిపల్ ఎన్నికలలో తిరిగి వైఎస్సార్సీపీని గెలిపించుకునేందుకు కృషిచేస్తానన్నారు. అదేవిధంగా జిల్లాస్థాయిలో వైకాపా మునిసిపల్ విభాగాన్ని పటిష్టం చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని స్పష్టం చేశారు. తనకు ఈ పదవి అప్పగించినందుకు మాజీ సీఎం వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ



చంద్రా రెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి ఇతర పార్టీ ప్రముఖులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

శుభాకాంక్షలు తెలిపిన కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో రసాయన శాస్త్ర అధ్యాపకుడిగా డాక్టర్ చాపిరెడ్డి నాగార్జున వీఐటీ – ఏపీ యూనివర్శిటీ నుండి పీ.హెచ్.డి పట్టా అందుకున్నారు. డాక్టర్ చాపిరెడ్డి నాగార్జున “ఫంక్షనాలిటీ మీడియాటెడ్ కల్లోయిడల్ గెల్స్ : స్ట్రక్చర్,ఫేస్ ఏవోల్యూషన్,మెకానిజం, థెర్మల్ అండ్ మెకానికల్ ప్రాపర్టీస్” అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్.డి పట్టా పొందారు. ఈ పరిశోధనలో భాగంగా ఆయన 5 అంతర్జాతీయ జర్నల్స్‌లో పత్రాలు ప్రచురించారు. ఆయన పరిశోధనకు మార్గదర్శకత్వం వహించిన ప్రొఫెసర్ ఇల్లా రామకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యాజమాన్య సభ్యులు వ్యక్తిగతంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ ఆర్.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జున పరిశోధన విజయం ఆదిత్య సంస్థ ప్రతిష్ఠను మరింతగా పెంచిందని అభినందించారు. ప్రెసిడెంట్ ఎం.నాగమల్ల రెడ్డి కృషి, పట్టుదలశాస్త్రీయఆసక్తితోసాధించిన ఈ విజయానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి మాట్లాడుతూ పరిశోధనలో చూపిన సృజనాత్మకత మరియు లోతైన అధ్యయనం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. చివరగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాయుడు మాట్లాడుతూ మా అధ్యాపకులు ఉన్నత విద్యారంగంలోసాధించినఈ విజయంతో కళాశాల గౌరవం మరింత పెరిగిందని పేర్కొన్నారు. హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ టి.అమరనాథ రెడ్డి డాక్టర్ నాగార్జున పరిశోధనలో చూపిన పట్టుదల మరియుసమర్పణప్రశంసనీయమని అభినందించారు. కళాశాలయాజమాన్యంతరఫున డాక్టర్ నాగార్జునకి భవిష్యత్తులో మరిన్ని శాస్త్రీయ విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

# టీటీడీ ఈవోని కలిసిన శ్రీశైలం ఛైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** తిరుమలలో తిరుమల తిరుపతి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనిల్ సింఘాల్ ని గురువారం వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శ్రీశైలం దేవస్థానం ఛైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు స్వామివారి వస్త్రము ప్రసాదము అందజేయడం జరిగింది అనంతరం దోర్నాల వద్ద భక్తులకు యాత్రికుల కోసం తిరుమల తిరుపతి ద్వారా ఒక వసతి సముదాయము డార్మెటరీ నిర్మించాలని, అలాగే శ్రీశైలంలో కూడా టీటీడీ వసతి సముదాయాన్ని నిర్మించాలని వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారు వెంటనే సానుకూలంగా స్పందించి చేస్తామని చెప్పడం జరిగింది. టిటిడి తరఫున టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డిని వెళ్లి



పరిశీలించి ఎన్ని గదులు అవసరము చెప్పమని వారికి చెప్పడం జరిగింది .టిటిడి పాలకమండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి పది రోజుల్లో శ్రీశైలం దర్శనానికి వచ్చి ఈ వసతి సముదాయాల గురించి పరిశీలించి ఈవోకి పూర్తిస్థాయిలో నివేదిక అంద జేస్తానని వారు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల్లి మండలి ఛైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ అడిగిన వెంటనే ఈవో సానుకూలంగా స్పందించి ఖచ్చితంగావసతి గదుల సముదాయం నిర్మిస్తామని చెప్పినందుకు వారికిప్రత్యేకకృతజ్ఞతలుతెలియజేశారు. కార్యక్రమంలో ఈవోతో పాటు టీటీడీ ధర్మకర్తల మండలిసభ్యులుభానుప్రకాష్‌రెడ్డికూడా పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిపై సమీక్షా సమావేశం



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం బుడుగుంట పల్లెలో రైతుల సంక్షేమం లక్ష్యంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ నేతృత్వంలో బుడుగుంటపల్లిలో కీలక సమావేశం నిర్వహించారు. బుడుగుంటపల్లి పంచాయతీ ఆవరణలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గురువారం ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ హాజరయ్యారు. మార్కెట్ అభివృద్ధి, రైతుల సౌకర్యాలు, కొత్త మౌలిక వసతుల ఏర్పాటుపై మార్కెట్ కమిటీ ఛైర్మన్ పగడాల వరలక్ష్మి సంబంధిత అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్లలో పారదర్శకత, సదుపాయాల మెరుగుదల కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిఎన్ బ్రదర్స్ తో పాటు అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన బోయినపల్లి విద్యార్థులు




**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేటమండలం కొత్త బోయినపల్లి పి.యం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మండల స్థాయి భారత రాజ్యాంగం దినోత్సవ పోటీల్లో సత్తా చాటారు. గురువారం మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా మండల స్థాయి పోటీ లు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో వ్యాసరచన మరియు క్విజ్ పోటీలలో మొదటి స్థానం పట్నం రెడ్డి సాయి 9వ తరగతి విద్యార్థి వకృత్వపు పోటీలలో పదవ తరగతి విద్యార్థి పి.మల్లీశ్వరి ప్రథమస్థానంసాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె భారతి, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ పి గోపాల్ రావు గైడ్ టీచర్స్ మొలక ఓబులేసు, పారా శ్రీరాములు,బి.శేషగిరి, ఎస్వీ రామరాజు, శివప్రసాద్ గౌడ్, యస్.ప్రభాకర్ రావు, యం.చెన్నకేశవులు, పి.విజయబాస్కర్, ,అనిల్ కుమార్, యన్.రాజయ్య,అమరావతి,ప్రణవి,సువర్ణ సుందరి,మధుర వాణి,దార్ల శ్రీనివాసులుఆచారి,ప్రశాంత్‌తదితరఉపాధ్యాయులుఅభినందించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు నియోజకవర్గస్థాయి పోటీలలో పాల్గొంటారు.

# రేషన్ బియ్యం తూకాలు సక్రమంగా ఉండాలి

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ప్రతినెల పేదలకు అందించే బియ్యం, కందిపప్పు, జొన్నలు, రాగులు తదితర నిత్యావసర సదుకుల పంపిణీలో తూనికలు కొలతలు సక్రమంగా ఉండాలని తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి డీలర్లకుసూచించారుగురువారంతాసిల్దార్‌కార్యాలయం నందు మండలంలోని చౌక దుకాణ డీలర్ల తూనికల కొలతల మిషన్లకు స్టిక్కర్లు అంటించి ఫీల్ చేశారు. ప్రతి వేయింగ్ మిషన్ తూనికలు కొలతలలో తేడా లేకుండా తనిఖీ చేసిడీలర్లకుఅప్పజెప్పారు. ఈసందర్భంగాతాసిల్దార్ మాట్లాడుతూ సంవత్సరానికి ఒకసారి తూనికలు కొలతల మిషన్లను తనిఖీ చేస్తామని తెలిపారు. 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు వికలాంగులకు ఒకటో తేదీ లోపల ఇంటి వద్దకేబియ్యంచక్కెరతదితరవస్తువులుఅందజేయాలన్నారు. డీలర్లకు నిర్దేశించిన సమయంలోచౌకదుకాణంవద్దేఉండినిత్యవసరసరుకులు అందజేయాలన్నారు.



# పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

## బూర్లపల్లి ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** పదవ తరగతిలో ఉత్తీర్ణతశాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలిజిల్లాకలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం పెద్ద తిప్ప సముద్రం మండలంలోని బూర్లపల్లి ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్.ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, విద్యార్థుల విద్యా పరిస్థితులను, మౌలిక సదుపాయాలను పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బాల,బాలికలతో మాట్లాడి వారి విద్య సామర్థ్యాలను పరిశీలించారు. వారి వర్క్ బుక్కులను నోటు పుస్తకాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తీర్ణత తక్కువగా ఉందని, ఈ సంవత్సరం మెరుగు పడేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. వారికి పాఠశాలలో అందిస్తున్న వసతులు, భోజన నాణ్యత, బోధన విధానం వంటి అంశాలపై అడిగి వివరాలు తెలుసుకున్నారు. తదుపరి కలెక్టర్ పాఠశాల ఉపాధ్యాయులు హాజరు రిజిస్టర్,త్రాగు నీటిని, వంటశాలను, పరిశీలించి, అక్కడ వండుతున్న ఆహారం పరిశుభ్రత, క్లాస్ రూమ్ లో నందు విద్యుత్ దీపాలు మరిన్ని ఏర్పాటు చేయాలని ,నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని వంటకు ఉపయోగిస్తున్న పదార్థాలను పరిశీలించారు. కూరగాయలు ఎక్కడినుంచి వస్తున్నాయని, ఏజెన్సీ వారు సమయానికి కూరగాయలు పంపిస్తున్నారా గుడ్లు, చిక్కీలు నాణ్యతను తరచుగా పరిశీలించాలని, తాజా కూరగాయలను ఉపయోగించి రుచికరంగా మరియు పోషక విలువలతో కూడిన ఆహారం మరియు విద్యార్థినుల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.విద్యార్థులకు ఏలాంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా తరచుగా ఏఎన్ఎంలు తరచుగా పరీక్షలు నిర్వహించాలని, అలాగే తరచుగా వారికి అనారోగ్య భారిన పడకుండా సలహాలు సూచనలు ఇవ్వాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు.అలాగే విద్యార్థినుల విద్యా ప్రగతిని ప్రతి నెల సమీక్షిస్తూ, విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల వ్యక్తిగత అభ్యాస స్థాయిని గుర్తించి, దాన్ని మెరుగుపరచే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచిం చారు. బాల బాలికల భవిష్యత్తు బలపడాలంటే మంచి విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం, క్రీడా ప్రోత్సాహం, మరియు క్రమశిక్షణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యా నాణ్యతను మరింత మెరుగు పరచడానికి సంబంధిత అధికా రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



# పిజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేయాలి

## కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్



**సిద్దవటం,మేజర్‌న్యూస్ :** పిజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారానికి సిబ్బంది కృషి చేయాలని కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్ సూచించారు. సిద్దవటం తహసీల్దార్ కార్యాలయంలో గురువారం పిజిఆర్ఎస్‌పై రెవిన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసిన ఫిర్యాదుదారులతోచరవాణిలోమాట్లాడారు.ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ శాఖ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే గోల్డెన్ రికార్డ్స్, రీసర్వేపై సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. రీసర్వే జరుగుతున్న గ్రామాలలో గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి రైతులకు రీసర్వే పట్ల సర్వేయర్లు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ఆకులతిరుమలబాబు, డిప్యూటీ తహసీల్దార్ మాధవి లత, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, మండల సర్వేయర్ సోమశేఖర్, విఆర్ఓలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవ మండల స్థాయి పోటీలు



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు మండల స్థాయి వ్యాస రచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో ములకలచెరువు జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదవ తరగతి విద్యార్థిని ఈ.ప్రణీత, మొదటి స్థానం,ఏపీ మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థిని ఈ.గ్రీష్మిత ద్వితీ స్థానం, బురకాయలకోట గురుకుల పాఠశాల,పదవ తరగతి బి.శ్రావణి తృతీయ స్థానంలో నిలిచారు. వీరిని మండల విద్యా శాఖాధికారులు వెంకటరమణ, శంకరయ్య లతో పాటు పాఠశాల ఇంచార్జి హెచ్ఎం అశ్రఫుల్లా వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామాంజులు, కల్పన, నరహరి, అనిత, ప్రియాంక, అంజనమ్మ, సుధాకర్ వేమనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ గెలుపొందిన విజేతలు రేపు అంగళ్ళులో జరిగే నియోజకవర్గ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు

# గంజాయి నిందితులు ముగ్గురు అరెస్టు

## రెండు కేజీలు గంజాయి, మూడు సెల్ ఫోన్లు ద్విచక్ర వాహనం స్వాధీనం

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు సర్కిల్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న నిందితులను ములకలచెరువు సీఐ వెంకటేశులు తన సిబ్బందితో దాడులు జరిపి పెద్దతిప్పసముద్రం పెట్రోల్ బంకు సమీపంలో బుధవారం సాయంత్రం ముగ్గురు నిందితులను రాజోళ్ళహరినాథ్ (29)కె.మహమ్మద్ ఫరూక్ (19) షేక్ రోషన్ బాష (17)అరెస్టు చేసి వారి వద్ద నుండి రెండు కేజీలు గంజాయి,మూడు సెల్ ఫోన్లు ద్విచక్ర వాహనం, 330 రూపాయలు నగదు స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించినట్లుసీఐతెలిపారు.ఈదాడిలోఎస్సైలుహరిహరప్రసాద్, నరసింహుడు, సిబ్బందిమహేష్,బావజాన్,సిరాజ్,మురళి,ఉమామహేశ్వరరావు, పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన




**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** మార్చిలో జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్ష కేంద్రాల ఏర్పాటు వసతులకు సంబంధించి చిట్వేలి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిట్వేల్ ను గురువారం, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి,జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రాజు, సూపర్డెంట్ రవి,ఉపాధ్యాయుడు ఆదినారాయణ రెడ్డి,మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ1 ఖాజా మొహిద్దీన్, ఎంఈఓ-2 ఈశ్వరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గ రాజుతో కలిసి సందర్శించడం జరిగింది. పరీక్షా కేంద్రంలోవిద్యార్థులకుపరీక్షరాసేందుకుమౌలికసదుపాయాలు పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్ ,కాలేషా, మహేశ్వర, వెంకటసుబ్బయ్య,సతీష్, సిఆర్ఎం టీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మనఊరికోసం స్వచ్చంద సేవా సంస్థ

**సిద్ధవటం,మేజర్‌న్యూస్ :** సిద్దవటం మండలం కొత్త మాధవరం గ్రామం 1,2,3 వార్డ్‌లో నివాసం వుండే 50 సంవత్సరాల చప్పిడి వెంకటమ్మ పాచిపని చేసుకుంటూ కడుపు నింపుకుని తన అక్కతో పాటు తోడుగా జీవనం సాగించేది గురువారం తెల్లవారుజామున దురదృష్టవశాత్తు మృతి చెందడంతో ఆమె అక్క చెల్లెలు అంత్యక్రియలు నిర్వహించడానికి మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థను ఆశ్రయించగా వారు మానవత్వంతో స్పందించి దాతల సహకారంతో 18,150 రూపాయలు విరాళాలు సేకరించి వెంకటమ్మ అంత్యక్రియలకు గాను పదివేలరూపాయల నగదును 8150 రూపాయలు విలువచేసే బియ్యం, ఉప్పు, పప్పు నూనె లాంటి నిత్యావసర సరుకులను బాధిత కుటుంబ సభ్యులకు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ నిరుపేద మహిళ వెంకటమ్మ అంత్యక్రియలకు మానవత్వంతో స్పందించి సహకరించిన మా సంస్థ సభ్యులకు, దాతలకు పేరు పేరున ధన్యవాదాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పుత్తా శ్రీనివాసులు, ఉప్పల రామక్రిష్ణ, పుత్తా సుధీర్ రాయల్, శ్రీరాందాసు రవిశంకర్, చిన్నం సుబ్బరాయుడు, పోలిచెర్ల శేఖర్, రమణ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను సన్మార్గంలో నడిపించాల్సిన గురుతర బాధ్యత తల్లిదండ్రులదే

- ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ జి.రాధిక
- మిట్స్ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో గల సైబర్ సెక్యూరిటీ విభాగం వారు గురువారం తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లెలోని ప్రభుత్వ వైద్య కళాశాలలోని డిపిఎం, సైకియాట్రిస్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.రాధిక హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక విద్యార్థి ఉన్నతస్థాయికి రావాడానికి అధ్యాపకుల మరియు తల్లిదండ్రుల ప్రోత్సహం చాలా ముఖ్యమని ఆమె అన్నారు. విద్యార్థులు మానసిక మరియు భావోద్వేగ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసు కోవాలని,ఒక విషయాన్నీ గురుంచి లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు.ప్రతి విద్యార్థి వారికి నిజమైన విజయం అంటే ఉద్యోగం సంపాదించడం మాత్రమే కాదు,సమతుల్య,నైతిక మరియు సంతృప్తికరమైన జీవితాన్ని గడపడమన్నారు.తల్లిదండ్రుల ప్రోత్సాహం చాలా ముఖ్యమని,ప్రతి విద్యార్థి వారి విజయం వెనుక వారి కృషి ఎంతో ఉంటుందన్నారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా వారి పిల్లల ప్రవర్తన గురించి అధ్యాపకులతో మాట్లాడాలని, తద్వారా వారు అధ్యాపకులు,స్నేహితులు మరియు ఇతర పిల్లలతో వారి ప్రవర్తన ఎలా ఉంటుందో మీరు తెలుసుకోనవచ్చునన్నారు. యూనివర్సిటీలలో ఎవరి పట్ల మీ పిల్లల ప్రవర్తన సరిగా లేకుంటే, దాని కారణాన్ని కనుగొని దాన్ని సరిదిద్దడానికి ప్రయత్నించండి.తద్వారా మీ పిల్లలు అందరితో మంచిగా ప్రవర్తించగలరన్నారు.ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులు ఏ సబ్జెక్ట్‌లో బలంగా ఉన్నాడు మరియు ఏ సబ్జెక్ట్‌లో బలహీనంగా ఉన్నాడనే విషయాన్నీగుర్తించేదివారి ప్రోగ్రెస్ రిపోర్ట్ ద్వారానే, దీని గురించి అధ్యాపకులు కూడా ప్రశ్నించి,అన్ని సబ్జెక్టుల గురించి సమాచారాన్ని పొందాలన్నారు. కొన్నిసార్లు పిల్లవాడు ఇంట్లో చాలా సంతోషంగా ఉంటాడు.కానీ పిల్లవాడు యూని వర్సిటీకు వెళ్లేటప్పుడు విచారంగా ఉంటాడు. అటువంటి పరిస్థితిలో,పిల్లల ఆనందానికి సంబంధించిన ప్రశ్నలను అధ్యాపకులను అడిగి తెలుసుకోవాలని అన్నారు.మరోవైపు పిల్లవాడు నిరుత్సాహంగా ఉంటే కారణాన్ని తెలుసుకోవడం ద్వారా మీరు పిల్లల సమస్యను తొలగించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, కంప్యూ టింగ్ స్కూల్ డీన్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తా,విభాగాధిపతి డాక్టర్ ఎస్.వి.ఎస్ గంగాదేవి మరియు కో-ఆర్డినేటర్ టి.నిరంజన్ బాబు మరియు డిపార్ట్‌మెంట్ ఫ్యాకల్టీ హాజరయ్యారు.



## భూమి పూజ చేసి సిసి రోడ్డు ప్రారంభించిన కంచి సూరి



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా చెన్నారెడ్డి కాలనీ కు 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు భూమి పూజ చేసిన తెలుగుదేశం పార్టీ పీలేరు పట్టణ అధ్యక్షులు దలవాయి సురేష్ కుమార్ రెడ్డి,(కంచి సూరి) గురువారం ప్రారంభించారు. డిస్టిక్ మినరల్ ఫండ్స్‌తో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న చెన్నారెడ్డి కాలనీ నుండి కడప రోడ్డు మార్గం వరకు 245 మీటర్లు పొడుగునా 10 లక్షల రూపాయల వ్యయంతోపనులు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని మౌలిక వసతులు, అభివృద్ధి పనులు మెరుగు పరిచేందుకు రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు ఆయన అన్నారు. అలాగే ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి, ప్రజా సమస్యలు పరిష్కారం, పట్టణ, గ్రామాల అభివృద్ధి దిశగా అడుగు లేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు దేవి రెడ్డి వెంకటరమణారెడ్డి టిడిపి నాయకులు చెన్నారెడ్డి కాలనీ హరి, కాలేషా,రమణ, సూరి, వాసు, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డివారిపల్లిలో డ్రైనేజిను పట్టించుకోని అధికారులు

### ప్రజలు బత్యాల దృష్టికి డ్రైనేజీ సమస్య



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** మాజి ఎమేల్సి బత్యాల చంగల్ రాయలు తన సొంత నిధులతో పేరకపోయినా ఓపెన్ డ్రైనేజ్ శుభ్రం చేయించారు. వారి సమస్య పరిష్కరించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. మండలం రెడ్డి వారిపల్లి అరుంధతివాడ నుండి రెడ్డివారి పల్లి గ్రామం ఎంట్రన్స్ వరకు ఉన్న ఓపెన్ డ్రైనేజీ సుమారు సంవత్సర కాలం పైనుండి అధికారులు పట్టించుకోక పోవడంతో చెత్త పేరకపోయి డ్రైనేజ్ బ్లాక్ అవడంతో గ్రామస్తులు వారి డ్రైనేజ్ సమస్యను బత్యాల చంగల్ రాయలు దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి బుధవారం జెసిబి ట్రాక్టర్లు పంపి తన సొంత నిధులతో ఆ డ్రైనేజ్ లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి శుభ్రం చేయించారు. వారి సమస్యను బత్యాల చంగల్ రాయలుకు తెలియజేసిన వెంటనే స్పందించి పరిష్కరించడంతో రెడ్డివారిపల్లి అరుంధతివాడ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సీనియర్ జర్నలిస్టు రామ్మోహన్ తల్లి భౌతిక కాయానికి పాత్రికేయులు ఘన నివాళి

**రాజంపేట, మేజర్‌న్యూస్:** సాక్షి దినపత్రిక రాజంపేట ఇంచార్జ్, సీనియర్ జర్నలిస్ట్, ఏపీయూడబ్ల్యూజే నాయకులు మోడపోతుల రామ్మోహన్ తల్లి గారు వెంకటసుబ్బమ్మ (83) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. ఆమెమృతికిఏపీయూడబ్ల్యూజేరాష్ట్రకార్యదర్శి పల్లేటి రామసుబ్బారెడ్డి ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగానే ఏపీయూడబ్ల్యూజే నాయకులు నందలూరులో వారి స్వగృహం వద్ద ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కళ్యాణ్, సీనియర్ జర్నలిస్టులు త్రివిక్రమ్, రాయలు,ఎ ఎ.ఆలీషేర్ పాల్గొన్నారు.



## పీలేరు సహకార కేంద్ర బ్యాంక్‌లో విజయవంతంగా ఖాతాదారుల సమావేశం




**పీలేరు మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ పీలేరు శాఖ ఆధ్వర్యంలో ఖాతాదారులతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి శాఖ మేనేజర్ విజయ్ కుమారి అధ్యక్షత వహించగా, బ్యాంకు సీఈఓ వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ శంకరయ్య, ఖాతాదారులు, స్వయంసహాయకసంఘాలప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈఓ వెంకటేష్ మాట్లాడుతూ బ్యాంక్ సేవలను మరింత పారదర్శకంగా, సులభంగాఅందించేందుకుఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. డిపాజిట్లు, రుణాలు, బీమా, పెన్షన్ పథకాలు వంటి సేవలు డిజిటల్ విధానంలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఖాతాదారులు బ్యాంక్‌పై విశ్వాసం ఉంచి సహకార వ్యవస్థ బలోపేతానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మేనేజర్ విజయ్ కుమారి మాట్లాడుతూ బ్యాంక్ ద్వారా ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్థిర డిపాజిట్ పథకాలు, గోల్డ్ లోన్లు, హౌస్ మోర్టేజ్, వ్యవసాయ రుణాలు, షీ రుణాలు వంటి పథకాల వివరాలు తెలియజేశారు. 7 రోజుల నుండి 5 సంవత్సరాల వరకు డిపాజిట్లపై 4% నుండి 6.25% వరకు వడ్డీ రేట్లు అమలులో ఉన్నాయని తెలిపారు. వయోవృద్ధులకుఅదనంగా0.50% వడ్డీ లభిస్తుందనిపేర్కొన్నారు. అలాగేకేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టినప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన్ మంత్రి సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పి.ఎం. సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీయోజన (రూఫ్‌టాప్‌సోలార్‌ప్లాంట్) పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. సూపర్వైజర్ శంకరయ్య మాట్లాడుతూ సహకార బ్యాంకులు గ్రామీణప్రజలఆర్థికాభివృద్ధికి మూలస్తం భాలుగా ఉన్నాయని, డిజిటల్ బ్యాంకింగ్ సేవలను అందరూఉపయోగించుకోవాలనికోరారు. కార్యక్రమం ముగింపులోఖాతాదారుల ప్రశ్నలకు మేనేజర్ సమాధానాలుఇచ్చి,అందరికీధన్యవాదాలు తెలిపారు.

## అభివృద్ధికి నోచుకోని దళితవాడలు

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసులు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సంబేపల్లి మండలం లోని దళితవాడ లు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్ధిగాల్ల శ్రీనివాసులు తెలిపారు . గురువారం శెట్టిపల్లి గ్రామ పరిధిలోని దిగువ హరిజనవాడలో దళితుల ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన దళితుల తలరాతలు ఏమాత్రం మారలేదన్నారు ఇందుకు నిదర్శనం దిగువ హరిజనవాడ అన్నారు. పక్కా గృహాలు గాని నివాస స్థలాలు గాని మంజూరు కాలేదన్నారు. వర్షాలు పడ్డాయి అంటే ఎన్ని రోజులు నిద్రలేని రాత్రులు గడిపారని భయం ఆందోళనలో దళితులు జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా ఎక్కడ ఏ దళితవాడ చూసినా కనీస సౌకర్యాలకు నోచుకొని దుర్భల స్థితిలో దళితులు జీవనం కొనసాగిస్తున్నట్టు తెలిపారు . సాగు భూములు , నివాస స్థలాలు , స్మశాన వాటిక ల కొరకు ప్రజా ప్రతినిధులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ప్రయోజనం లేదన్నారు. నెలలో ఒక రోజైనా అధికారులుప్రజాప్రతినిధులుకలిసి దళితవా డలను సందర్శించి వారి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని లేని పక్షంలో భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరిం చారు ఈ కార్యక్రమంలోశివ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో 21వ గురువారం రాగిపాటి అజయ్ కుటుంబసభ్యుల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాజీ ఎమ్మెల్సీబత్యాలచెంగల్‌రాయులు ప్రారంభించారు. స్థానిక పట్టణం బలిజవీధిలో ఉన్న శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ ద్వారా రాగిపాటి అజయ్ కుటుంబసభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయులు శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద కమిటీ సభ్యులు , దాతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ కళ్యాణ మండపం ద్వారా చేపట్టామని ప్రతి వారం ఈ అన్నదాన కార్యక్రమం శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఒకవేళ దాతలు ఎవరైనా ముందుకు వస్తే వారి పేరుతో అన్నదాన కార్యక్రమంనిర్వహిస్తామని ఆయన తెలిపారు. అమ్మవారుఅనుగ్రహిస్తేనిత్య అన్నదానం చేయాలనే తనఆకాంక్షనుబత్యాలచెంగల్‌రాయులు ఈ సందర్భంగావెల్లబుచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దాతలు భక్తులు భారీగా పాల్గొన్నారు.

## ఆంధ్రుల అక్షయపాత్ర చంద్రబాబు నాయుడు...పోలిశెట్టి సురేంద్ర



**పీలేరు మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రుల అక్షయపాత్ర అని 16 నెలల పాలన కాలంలో ప్రపంచ స్థాయి మన రాష్ట్రానికి గుర్తింపు తెచ్చారని అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం టిడిపి ప్రచార కార్యదర్శి పోలిశెట్టి సురేంద్ర గురువారం తెలిపారు. ఎన్నికల ప్రచార సభలలో ఇచ్చిన హామీలను అమలు చేశారని గత రాక్షస పాలనను గాలికి వదిలేసిన అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో నిర్మించడానికి బాధ్యతలు చేపట్టారని ఆయన తెలిపారు. ఆరునెలలకు మునుపు విజయవాడ ప్రాంతంలో కుంభవృష్టి కారణంగా కోట్లాది రూపాయలు ఆస్తి నష్టం కలిగిందని ప్రాణ నష్టం కలగకుండా యుద్ధ ప్రాతిపదికన అక్కడే ఉండి మంత్రులతో కలిసి వరద బాధితులను ఆదుకున్నారని గతంలో రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పెట్టుబడిదారులు వెనుకంజ వేశారని ప్రస్తుతం విదేశీయులసైతం పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొస్తున్నారని రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గొడుగుల ఉండి లక్షల కోట్ల రూపా యలను మంజూరు చేస్తున్నారని శిధిలావస్థలో ఉన్న రహదారుల న్నింటిని నిర్మిస్తున్నారని నిరుద్యోగ ఉపాధ్యాయ యువతి యువకులకు 16347 కొత్త పోస్టులను డీఎస్సీ ద్వారా నియమించారని పారిశ్రామిక రంగంలో 8,50,000 ఉద్యోగాల కల్పనకు పారిశ్రామికవేతలతో ఒప్పం దాలు జరిగాయని సురేంద్ర తెలి పారు. గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేశారని అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేశారని, తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15 వేల రూపాయలు పంపిణీ చేశారని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంకల్పించారని, అన్నా క్యాంటీన్‌ను పునరుద్ధరించారని కొత్త క్యాంటీన్లో ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారని అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయంచేశారని వృద్ధులు వితంతువులు దివ్యాంగులకు కిడ్నీ బాధితులకు పూర్తి వైకల్యం ఉన్నవారికి నెలకు 4000 నుండి 15వేల రూపాయల వరకు ఆర్థిక సహాయం చేస్తున్నారని బీసీ సంక్షేమానికి 47456 కోట్ల రూపాయలు మంజూరు చేశారని నామినేటెడ్ పదవుల్లో 34 శాతం బీసీలకుఇచ్చారనిమహిళా సంక్షేమానికి డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను శ్రీనిధి ద్వారా 4 వేల 500 కోట్ల రూపాయలు రుణాలను ఇచ్చారని కర్నూలులో హైకోర్టు బెంచ్‌ఏర్పాటుకుఅసెంబ్లీలో తీర్మానించారని పోర్టులు షిప్పింగ్ హార్బర్లను పునరుద్ధరించారని కుట్టు మిషన్లు శిక్షణ పొందిన మహిళలకు త్వరలో ఉచితంగా లక్ష కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నారని ముస్లిం మైనార్టీల కోసం మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని వారి కోసం ఇస్లామిక్‌బ్యాంక్ ఏర్పాటు చేస్తామని ఆ బ్యాంకులలో ముస్లిం మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చుటకు సన్నాహాలు జరుగుతున్నాయని మత్స్యకారులు వేట నిషేధభృతి కింద 20 వేల రూపాయలకు పెంచారని, పోలిశెట్టి సురేంద్ర తెలిపారు.

# టిడిపి నేత రాటకొండ శ్రీనివాసులు నాయుడి ముందస్తు జన్మదిన వేడుకలు

- యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం
- నేడు ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి కేంద్రంలో రక్తదాన శిబిరం
- ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి గణేష్ కలిచెట్ల వెల్లడి




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి తెలుగు దేశం పార్టీ నాయకులు రాటకొండ శ్రీనివాసులు నాయుడు ముందస్తు పుట్టినరోజుని పురస్కరించుకొని గురువారం పట్టణంలో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.నేడు రాటకొండ శ్రీనివాసులు నాయుడు పుట్టినరోజు వేడుకలు నేడు అనగా (శుక్రవారం) ఘనంగా జరుగనున్నాయి.అలాగే స్థానిక జిల్లా ప్రభుత్వ బోధన ఆసుపత్రి నందు గల రక్తనిధి కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు రెడ్డి గణేష్ తెలిపారు.మదనపల్లి మండలం కోళ్లబైలు పంచాయతీలో ప్రజలకు సుపరిచితులైన రాటకొండ శ్రీనివాసులు నాయుడు సమస్యల పరిష్కారం కోసం మరియు పంచాయతీ అభివృద్ధికి ఎనలేని సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు.అయన పుట్టినరోజు సందర్భంగా యువశక్తి ఫౌండేషన్



తరపన కలిచెట్ల రెడ్డి గణేష్ హృదయ పూర్వక ఆత్మీయ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయన భవి ష్యత్తులోను మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని కలియుగ ఆరాధ్య దైవం శ్రీనివాసుడిని వేడుకుంటున్నట్లు పేర్కొన్నారు.అలాగే ప్రజల ఆదరాభి మానా లను చూరగొన్న పార్టీలో మంచి గుర్తింపుపొందిఉన్నత పదవులను అలంకరించాలనిఆకాంక్షించారు.కార్యక్రమంలో శశి ,రూపేష్, నాగ ,జాఫర్, తేజ,అభి,జస్వంత్ పాల్గొన్నారు.

# పోకూరి వారి పెండ్లి రిసెప్షన్‌కు హాజరైన ఎమ్మెల్యే అరవ శ్రీధర్,ముక్కా వరలక్ష్మి

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఓబులవారి పల్లె మండలం చిన్న ఓరంపాడు పోకూరు ఆంజనేయులు పోకూరు చెంగమ్మ ల కుమారుడు వెంకటేష్, లక్ష్మీ ల వివాహ రిసెప్షన్ ఓబులవారిపల్లె మండలం ,ముక్కావారిపల్లె లోని టి.టి.డి. కళ్యాణ మండపం నందు జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ , రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జీ, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి లు నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల భద్రత,గౌరవాన్ని పెంపొందించడానికే "నమస్తే" కార్యక్రమం

– మున్సిపల్ కమిషనర్ ప్రమీల చేతుల మీదుగా ప్రారంభం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో నవజీవన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సీఎస్ఐ కమ్యూనిటీ హాల్ నందు నమస్తే ప్రోగ్రాంకు ముఖ్య అతిథి మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల ముఖ్య అతిథిగా హాజరై గురువారం ప్రారంభం చేశారు.పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులు,వెంట్రుకలు అమ్ముకునేవారు,సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్,ప్లాస్టిక్ ఇనుప వస్తువులు కొనుగోలు చేసే వారు,గుజిరి యాజమాన్యులు,కవర్లు ఏరుకునేవారు కార్మికులందరి భద్రత,గౌరవం,కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం నమస్తే ప్రోగ్రాం ద్వారా అందిస్తున్న పథకాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది.నమస్తే ప్రొఫైలింగ్ మదనపల్లి కేంద్రంగా డాక్టర్ స్వాతి చక్రపాణి నవజీవన్ ఆర్గనైజేషన్ కో–ఆర్డినేటర్ చూస్తారన్నారు.ప్రతి ఒక్కరు ఈ కేటగిరీలకు సంబంధించిన వాళ్ళ ప్రొఫైల్ చేయించు కోవాలని సందేహం ఉన్నవారు 8186099919 నెంబర్ సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్,నమస్తే ప్రోగ్రాం మూడు రాష్ట్రాల కో–ఆర్డినేటర్,నవజీవన్ డివిజినల్ మేనేజర్ మారుతీ ప్రసాద్ రావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నవజీవన్ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.



కార్మికులందరికీ ప్రొఫైలింగ్ చేయడం వారి వివరాలను సేకరించి వారికున్న పథకాల గురించి సంపూర్ణంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిత్తూరు కో–ఆర్డినేటర్ రమణ,రాజంపేట కో–ఆర్డినేటర్ సుభద్ర,పుత్తూరు ఆర్డినేటర్ కవితా రాణి,అన్నమయ్య జిల్లా కో–ఆర్డినేటర్ డాక్టర్ జివిఎస్ బాబు, మదనపల్లి కో–ఆర్డినేటర్ డాక్టర్ స్వాతి చక్రపాణి,అన్నమయ్య జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కన్వీనర్ షేక్ ముబారక్,శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకట సుబ్బయ్య,మున్సిపల్ ఏఈ కృష్ణవేణి,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి చలపతి నాయుడు,జాయింట్ సెక్రటరీ దేవేంద్ర, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి తిరుమలప్ప,ప్రొఫైలింగ్ స్టాఫ్ వినీత,ప్రసన్న, పవిత్ర,పల్లవి, మమత, జయశ్రీ మరియు దాదాపు 400 మందికిపైగా పారిశుద్ధ్య కార్మికులు,గుజరి యజమానులు,వేస్ట్ పిక్కర్స్ పాల్గొన్నారు.

# చిప్పిలి సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ పూర్తిచేసి నీటిని నింపండి

- చిప్పిలి రచ్చబండలో నిస్సార్ అహమ్మద్ సూచనలు
- ఘనస్వాగతం పలికిన యువనాయకుడు మల్లికార్జున రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు రచ్చబండ కార్యక్రమం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మదనపల్లి నియోజకవర్గం మదనపల్లి మండలం పోన్నూటిపాళ్యం, వేంపల్లి మరియు చీకలబైలు పంచాయితీల నందు కార్యక్రమాలు నిర్వహించారు.గురువారం జరిగిన ఈ కార్యక్రమాలకు మదనపల్లె నియోజక వర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.చిప్పిలి హాజరైన నిస్సార్ అహమ్మదుకు స్థానిక ఆర్టీఐ విభాగం మండల అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి ఘనంగా స్వాగతం పలికి శాలువ, పుష్పగుచ్ఛంతో సన్మానించారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీ వెలుగు చంద్ర రెడ్డమ్మ,నాయకులు దండు శేఖర్ రెడ్డి, మయూరి రఘునాథరెడ్డి, ఖాజాపీర్, పారాసి, బయన్న, చంద్ర,చలపతి,జగన్నాథ రెడ్డి,నాగరాజు,అక్కుల్ రెడ్డి,రమేష్,శివారెడ్డి,వైస్ ఎంపీపీ రమణ, యూనిస్ ,పెద్ద సంఖ్యలో గ్రామప్రజలు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మొంథా తుఫాను నేపథ్యంలో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీల పిపిపి విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోందన్నారు.చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ మరువనిర్మాణంత్వరగా పూర్తిచేసి నీటితో నింపడం ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెంది మదనపల్లె దాహార్తి తీర్చడానికి అవకాశం ఉందని,భూగర్భ జలాలు పెరిగి రైతులకు పంటలు సంవృద్ధిగా పండుతాయని వివరించారు.గతంలో మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి వైసిపి ప్రభుత్వంలో ఉచితంగా భీమా చేయించి రైతులకు నష్టం పరిహారం చెల్లించడం జరిగిందని గుర్తు చేశారు.మెడికల్ కాలేజీలను పిపిపి విధానంలో ఏర్పాటు చేస్తే పేద ప్రజలు ఎంతో నష్టపోవడం జరుగుతుందని దాన్ని అడ్డుకోవడానికిప్రజలుకోటి సంతకాల ఉద్యమంలో భాగస్వామ్యాలై తమ వ్యతిరేకత తెలియజేసి కూటమి ప్రభుత్వ కళ్లు తెరిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు,పార్టీకార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



# వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరుగా మహబూబ్ బాషా

– పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి మైనార్టీ విభాగం అన్నమయ్య జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరుగా మదనపల్లి పట్టణానికి చెందిన షేక్ మహబూబ్ బాషా నియమితులయ్యారు.ఇటీవల పార్టీ అధినాయకత్వం ఆయనను డిస్ట్రిక్ట్ మైనార్టీ వింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబరుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లపాటు ప్రజారంజకమైన పాలన అందించారు.నాడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి,నేడు వైసిపీ అధినేత జగనన్న మైనార్టీల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేశారని కొనియాడారు.నిస్సార్ అహమద్ ఆధ్వర్యంలో మదనపల్లి నియోజకవర్గంలో వైసీపీని మరింత బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని,ఆయన నేతృత్వంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.తనను మైనార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరుగా నియమించినందుకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి,ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# ప్రతి వాహనదారునికి హెల్మెట్ తప్పనిసరి : సిఐ బాబు



**సిద్ధవటం,మేజర్‌న్యూస్ :** కడప చెన్నై జాతీయ రహదారి మండలంలోని భాకరాపేట ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపాన గురువారం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు వాహనాలు తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారునికి హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని వాహనాలు తనిఖీల్లో భాగంగా 10 ద్విచక్ర వాహనదారులకు ఒక్క వాహనానికి 185 చొప్పున అపరాధ రుసుము విధించామని సీఐ బాబు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై మహమ్మద్ రఫీ స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శిపై ఈఓపిఆర్డీకు ఫిర్యాదు

**సిద్దవటం,మేజర్ న్యూస్ :** మాధవరం –1 గ్రామ పంచాయతీ కార్యదర్శి పై మాధవరం–1 గ్రామానికి చెందిన పాటూరు గంగిరెడ్డి అనే వ్యక్తి ఈఓపిఆర్డీ మెహెతాబ్ యాస్మిన్ కు గురువారం ఫిర్యాదు చేశారు. మాధవరం –1 గ్రామానికి చెందిన తనకు సెప్టెంబర్ 9వ తేది 2024 సంవత్సరంలో 892/3 సర్వేనెంబర్‌లోప్లాట్ నెంబర్ 491లో 0.03 సెంట్లు ఇంటి స్థలానికి సంబందించిరెవిన్యూఅధికారులుపొజిషన్‌సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే తనకు కేటాయించిన స్థలంలో అదే గ్రామానికి చెందిన బొడ్డుబోయిన నారాయణ,ఇప్పలపాటిసుజాతఅనేవారుతనస్థలంలోరేకులషెడ్డు నిర్మించుకోగా పంచాయతీ కార్యదర్శి ఎలాంటి విచారణ లేకుండా ఎన్‌ఓసీనిజారీ చేశార న్నారు. సదరువ్యక్తిఎన్‌ఓసీతో కరెంట్ మీటర్‌కు దరఖాస్తు చేసుకున్నారన్నారు. సదరు పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలనిఆయన ఫిర్యాదులో కోరారు.



# ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత పాటించాలి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- ఆరోగ్య కేంద్రంలో ఎల్లప్పుడు సిబ్బంది అందుబాటులో ఉండాలి
- ప్రజలకు అవసరమయ్యే మందులు ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**పెద్దతిప్పసముద్రం, మేజర్‌న్యూస్ :** పెద్దతిప్పసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు..ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరింత పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు.ఈ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతిరోజు ఓపి ఎంత వస్తున్నదని, ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారని, సెకండ్ మెడికల్ ఆఫీసర్ క్యాంపు ఎక్కడ ఉన్నదని, వారి లైవ్ లొకేషన్ చిత్రాలను పంపాలని,వైద్య ఆరోగ్య సిబ్బంది పని తీరు, రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్నారా లేదా, డయాబెటిస్, హైపర్ టెన్షన్ తదితర సంబంధిత వ్యాధిగ్రస్తులు ఎంతమంది వస్తున్నారని, ప్రజలకు అవసరమయ్యే అత్యవసర మందులు కొరత ఏవేవి ఉన్నాయని తదితర అంశాలను డాక్టర్ మహమ్మద్ అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోనిపవర్‌బ్యాకప్‌ను, వ్యాక్సింగ్ గది, ఇన్ పేషంట్ రూమ్,లేబర్ రూమ్ లో యంత్రాలు, పరికరాలు పనితీరును, బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ను పరిశీలించి మలేరియా, టిబి, డెంగ్యూ కేసులు ఎన్ని ఉన్నాయని తెలుసుకున్నారు. కొత్తపల్లి కు చెందిన వెంకటరమణ పేషెంట్ ను పలకరిస్తూ ఏ సమస్య పైన వచ్చారని అడగగా బాబుకు అనారోగ్యం దగ్గు,జలుబు,జ్వరంకారణంగా వచ్చామని తెలుపగా వారి వద్దనున్నటువంటి చిట్టిని పరిశీలించి ఇందులో నీ టెస్టులు ఇక్కడే చేశారా లేదా బయట చేయించారని అడగగా, టెస్టులన్నీ ఇక్కడే చేశారని వారు తెలిపారు. బాబుకు అంగన్వాడి స్కూల్ కు పంపుతున్నారా, అక్కడ భోజనం, గుడ్లు, పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా అడగగా తదితర విషయాలనుఅడిగితెలుసుకున్నారు.ప్రజలకుఅవసరమయ్యేమందులుప్రాథమికఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులపై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులుకలగకుండాతగిన చర్యలు తీసుకోవాలన్నారు.వైద్యసేవలుమిగిలిన సేవలు కంటే ప్రజలకు అత్యవసరమనిచాలాఉన్నతమైనసేవఅని పేర్కొన్నారు.కార్యక్రమంలోడాక్టర్‌మహమ్మద్, వైద్య ఆరోగ్య శాఖసిబ్బంది,నర్సులుతదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

స్వగ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్‌కార్యక్రమాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.

# పరమశివుడికి ప్రదోషకాల పంచామృతాభిషేకం

శ్రీ భవానీ శంకర స్వామి పల్లకి సేవలో మహిళలు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** చిట్వేలి మండల పరిధి లోనినక్కలపల్లి గ్రామపంచాయతీలో ఆ గ్రామంలో వెలసిన శ్రీ భవానీ శంకర స్వామి, దేవస్థానం నందుగురువారం, ప్రదోషకాల పంచామృతాభిషేకం స్వామివారికి ప్రత్యేక కైంకర్యాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు అరవిందస్వామి నేతృత్వంలో ఈ కైకర్యాలు స్వామివారి అలంకారాలు కార్తీక మాసాన్ని పురస్కరించుకుని అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ప్రదోషకాల పూజలు అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిపైఆలయం చుట్టూ మహిళలు పల్లకి మోస్తూ హర హర మహాదేవ శంభో శంకర అంటూ స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు. 9వ రోజు విశేషంగా కార్తీక మాస పర్వదినాల్లో హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాసాలతో పరమశివుని ఆరాధిస్తారు. ఉసిరి చెట్టు కింద దీపం శ్రేష్టమని భావించి దీపాలు పెట్టి విష్ణుదేవుని ఆరాధించడం కూడా ఈ మాసంలో విశేషంగా ఈ దీపాలు పెట్టే కార్యక్రమాన్నికూడామహిళలుపెద్ద సంఖ్యలో ఏర్పాటుచేసుకుంటారు.చూడముచ్చటగా ఉన్న ఆలయం ప్రకృతి ఆలయ నమూనాలను చూస్తే మనసు ప్రశాంతతను కలిగించే విధంగా ఉంటుంది. ఆ గ్రామ ప్రజలే కాక సుదూర ప్రాం తాల నుండి కూడా స్వామివారిని దర్శించుకు నేందుకు అక్కడికి చేరుకొనిస్వామివారిసేవలో తరిస్తారు. ఆలయానికి విచ్చేసేభక్తులకుమహామంగళహారతి, తీర్థప్రసాదాలవినియోగంఆలయనిర్వహకులు అందజేశారు.



# ఉరుసు కార్యక్రమంలో పాల్గొన్న యల్లటూరు శ్రీనివాస రాజు



**నందలూరు,మేజర్‌న్యూస్:** రాజంపేట నియోజకవర్గం,నందలూరు టంగుటూరు రోడ్ లో ఉన్న దర్గా నందు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఉరుసు కార్యక్రమంలో వారి ఆహ్వానం మేరకు జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు పాల్గొన్నారు.పెద్దలు, కార్యనిర్వాహకులు యల్లటూరు శ్రీనివాసరాజు కి సాదరస్వాగతం పలికి ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు.ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు, మాజీ జడ్పిటిసి యల్లటూరు శివరామరాజు ,మాజీసర్పంచ్‌సమ్మెటశివప్రసాద్,విశ్రాంతపోలీసుఅధికారి పూల లక్ష్మీనరసయ్య,మస్తాన్‌రాయల్,తిప్పాయపల్లెప్రశాంత్,గోవర్ధన్, రామిశెట్టి శ్రీనివాసులు ఎస్.ఎం.డి యూసఫ్, మున్నాభాయ్, ఇంతియాజ్, నజీర్, ఫయాజ్, దాదా కలందర్,వెంకటంపల్లి చాంద్ బాషా, మహబూబ్ బాషా పాల్గొన్నారు.





# రాజ్యాంగ దినోత్సవ మండల స్థాయి పోటీలు



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** గురువారం,చిట్వేలి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నవంబర్ 26 వ. తేదీనా జరిగే రాజ్యాంగ దినోత్సవ మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది.కమిషనర్ ఆదేశాల మేరకు నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవాన్ని పురష్కరించుకొని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠశాల విద్యాశాఖ వ్యాస రచన, వక్తృత్వం పోటీలను నిర్వహించాలని తెలియజేశారు. 8వ తరగతి నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పోటీలు నిర్వహించి, విజేతలను రాష్ట్రస్థాయి విద్యార్థుల శాసన సభను నిర్వహించి, ప్రత్యక్ష అనుభవాన్ని అందించటానికి ఈ రాజ్యాంగ దినోత్సవవేడుకలుజరపడుచున్నాయని నిర్ణయించబడింది. మాన వాభివృద్ధిలో చట్టాల రూపకల్పనఅమలు అనే అంశంపై వక్తృత్వపు పోటీ పౌర హక్కులు బాధ్యతలు అంశానికి సంబంధించి వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు, నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలకిఎంపికచేయడంజరుగుతుంది.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి - 1 ఖాజా హుస్సేన్, మండల విద్యాశాఖ అధికారి -2 ఈశ్వరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దుర్గారాజు, సి.అర్.ఎం.టి చంద్రశేఖర్ మరియు ఉపాధ్యా యులు మహేశ్వర, ప్రవీణ్ కుమార్, మధు,అనూష,నాగ మల్లేశ్వరమ్మ,పెంచల్‌దాసు మొదలగు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.